ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడులో ఒకే విడత, పశ్చిమ బెంగాల్ లో తొలి విడత శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటలకు అందిన సమాచారం మేర తమిళనాడులో రికార్డు స్థాయిలో 82.24 శాతం, పశ్చిమ బెంగాల్ లో 90 శాతానికి పైగా ఓట్లు పోలయ్యాయి.

2. తాము అధికారంలోకి వస్తే వివక్షను ఎదుర్కొంటున్న పొరుగు దేశాల పౌరులకు సిటిజన్ అమెండ్ మెంట్ యాక్ట్ ద్వారా పౌరసత్వాన్ని అందిస్తామని పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చారు.

3. సులభతర వాణిజ్యాన్ని పెంపొందించేందుకు, భారత్ ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం పలు వ్యవస్థాగత సంస్కరణలను ప్రవేశపెట్టిందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు.

4. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న కొన్ని వార్తా కథనాలను పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఖండించింది.

5. ఈరోజు సాయంత్రం ముంబై వాంఖేడే స్టేడియం వేదికగా ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది.

**TN, WB-POLLING TURNOUT**

తమిళనాడులో ఒకే విడత, పశ్చిమ బెంగాల్ లో తొలి విడత సాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఈ సాయంత్రం 5 గంటలకు అందిన సమాచారం మేరకు తమిళనాడులో రికార్డు స్థాయిలో 82.24 శాతం ఓటింగ్ నమోదైంది. టోకెన్లు అందిన ఓటర్లు ఇంకా లైన్లో ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. మొత్తం 38 జిల్లాలకు గానూ 30 జిల్లాలో 80% కంటే అధికంగా ఓట్లు పోలయ్యాయి. కాగా రాష్ట్రంలోని పశ్చిమ జిల్లాలు అధిక శాతం ఓటింగ్ నమోదు చేశాయి. 89 శాతం ఓటింగ్ తో కరూర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలువగా రాజధాని చెన్నైలో 83.4 శాతం ఓటింగ్ జరిగింది. మొత్తం 16 నియోజకవర్గాలకు గాను 12 ఇంటిలో 80% కంటే అధికంగా ఓట్లు పోలయ్యాయి

మరోవైపు, పశ్చిమ బెంగాల్ శాసనసభకు జరిగిన తొలి విడత ఎన్నికల్లో ఈ సాయంత్రం ఐదు గంటలకు 90 శాతం పైగా పోలింగ్ నమోదయింది. దక్షిణ దినాజ్ పూర్ లో అత్యధికంగా 93.12 శాతం పోలింగ్ నమోదవడం గమనార్హం.

NSD

**MAHA BYPOLL**

మహారాష్ట్రలోని భారామతి, రాహురి శాసనసభ నియోజకవర్గాలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో, ఈ సాయంత్రం 5 గంటల సమయానికి అందిన సమాచార మేర బారామతిలో 52.44 శాతం, రాహురిలో 50.68 శాతం పోలింగ్ నమోదయింది. ఎన్సిపి అధినేత అజిత్ పవార్ దుర్మరణంతో బారామతి అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక అవసరం అయ్యింది. కాగా, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి అజిత్ సతీమణి సునేత్ర పవార్ ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఇక బిజెపి ఎమ్మెల్యే శివాజీ కార్డిలే మృతి వల్ల ఖాళీ అయిన రాహోరీ స్థానంలో ఆయన కొడుకు అక్షయ్ కార్డిలే పోటీ చేస్తున్నారు. మే నాలుగున ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

NSD

**WB-CAMPAIGN**

తొలి విడత పోలింగ్ ముగిసి - రెండో విడత ఎన్నికలకు సంసిద్ధమవుతున్న పశ్చిమ బెంగాల్ లో వివిధ పార్టీల ప్రచారం మరింత వేడెక్కుతోంది. ప్రధానమంత్రి, బీజేపి అగ్రనేత నరేంద్రమోదీ ఈరోజు రాష్ట్రంలో పలు ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. తాము అధికారంలోకి వస్తే వివక్షను ఎదుర్కొంటున్న పొరుగు దేశాల పౌరులకు సిటిజన్ అమెండ్ మెంట్ యాక్ట్ ద్వారా పౌరసత్వాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కృష్ణానగర్, మధురాపూర్ లో జరిగిన ర్యాలీల్లో పాల్గొన్న మోదీ... అధికార టీఎంసీ అవినీతికి మారుపేరుగా ఉందని, అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. అనంతరం, ప్రధాని వేలురు లోని రామకృష్ణ మఠ్ ను సందర్శించారు. హుగ్లీ, బాలాగడ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా బీజేపీ అధికారంలోకి వస్తే అక్రమ వలసదారులను రాష్ట్రంలో స్థానం ఉండదని హెచ్చరించారు. ఇక టీఎంసీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్ కతా బహిరంగలో మాట్లాడుతూ... ప్రధానమంత్రి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇక లెఫ్ట్ ఫ్రంట్ నేతలు ఎం.ఏ బేబీ, బృందాకారత్ లో రోడ్ షో ల్లో పాల్గొని ఓటర్లతో అనుసంధానం అయ్యారు.

NSD

**RAJNATH - GERMANY - DEFENCE**

సులభతర వాణిజ్యాన్ని పెంపొందించేందుకు, భారత్ ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో పలు వ్యవస్థాగత సంస్కరణలను ప్రవేశపెట్టిందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. జర్మనీ మ్యూనిక్ నగరంలో ఏర్పాటైన డిఫెన్స్ ఇన్వెస్టర్ సమ్మిట్ లో పాల్గొన్న మంత్రి భారత్, జర్మన్ రక్షణ రంగ ప్రముఖులనుద్దేశించి ప్రసంగిస్తూ... భారత్ తో కలిసి రక్షణ ఉత్పత్తులను అభివృద్ధి పరిచేందుకు ఉత్పాధనకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రేడార్ సెన్సార్ సాంకేతికతలు, కృత్రిమ మేధ ఆధారిత మానవ రహిత వైమానిక వ్యవస్థలు, నీటి

అడుగున పనిచేసే శక్తివంతమైన లో ఫ్రీక్వెన్సీ ట్రాన్స్మిటర్లు వంటి ఆత్యాధునిక రంగాల్లో భారత్, జర్మనీలు కలిసి పని చేయాలని ఆకాంక్షిస్తున్నట్టు రక్షణ మంత్రి చెప్పారు.

NSD

**INDIA - FRANCE**

ఫ్రెంచ్ విమానాశ్రయాలు, ఫ్రాన్స్ గగనతలం గుండా ప్రయాణించే భారతీయులకు వీసా ఫ్రీ ట్రాన్సిట్ సదుపాయాన్ని ఫ్రాన్స్ అమలులోకి తేవడం పట్ల భారత్ హర్షం వ్యక్తం చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుల్ మ్యాక్రాన్ ముంబైలో సమావేశమైనప్పుడు, ఇందుకు సంబంధించి ఒప్పందం కుదిరిందని విదేశీ వ్యవహారాల ప్రతినిధి రణధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ట్రాన్సిట్ వీసా అవసరం లేని సదుపాయం ఈనెల 10వ తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లు చెబుతూ, ఇరు దేశాల మధ్య పౌరుల రాకపోకల సులభతరం సహా సంబంధాల బలోపేతానికి ఈ చర్య సంకేతమని జైస్వాల్ అన్నారు.

BYTE: RANDHEER JAISWAL

NSD

**FACT CHECK:**

పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న కొన్ని వార్తా కథనాలను పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఖండించింది. ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏది పరిశీలనలో లేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

**GOVT WEST ASIA BRIEFING**

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో భారత పౌరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం తెలియజేసింది. వంటగ్యాస్ సరఫరా సాధారణ స్థాయిలోనే జరుగుతోందని, నిన్న 12 లక్షలకు పైగా ఇళ్లకు వంటగ్యాస్ సరఫరా పూర్తయిందని, ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్ మంత్రిత్వ శాఖ సమావేశంలో పాల్గొన్న

పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు.

ఇదే సమావేశంలో పాల్గొన్న ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగల్ మాట్లాడుతూ... గత 24 గంటల్లో పలు విదేశీ నౌకలపై కాల్పుల సంఘటనలు జరిగినట్లు తెలుస్తూ ఉండగా, పశ్చిమాసియా ప్రాంతంలో సముద్రయానం చేపట్టిన భారతీయులు అందరూ సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు.

<u>**బైట్ - ముకేష్ మంగళ్**</u>

విదేశీ వ్యవహారాల అదనపు కార్యదర్శి అసీం మహాజన్ మాట్లాడుతూ... పశ్చిమాసియాలో పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని, ఆ ప్రాంతంలోని భారతీయుల భద్రతకు, సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భారతీయ కంపెనీలు, ఇతర సంస్థల సహకారంతో స్థానిక దౌత్య కార్యాలయాలు నిరంతరం స్థానిక భారతీయులతో అనుసంధానాన్ని కొనసాగిస్తున్నాయని చెప్పారు.

బైట్ అసీం మహాజన్

NSD

**MEA - UK**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో బ్రిటన్ జాతీయ భద్రత సలహాదారు జోనాథన్ పోవెల్ తో సమావేశమై - ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రత అంశాలు సహా భారత బ్రిటన్ దేశాల మధ్య సహకార బలోపేతం గురించి చర్చించారు.

NSD

**EVE IPL CRICKET**

ఈరోజు సాయంత్రం ముంబై వాంఖేడే స్టేడియం వేదికగా ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది. కాగా, నిన్న రాత్రి జరిగిన పోటీలో రాజస్థాన్ రాయల్స్ జట్టు, లక్నో సూపర్ జెంట్స్ పై 40 పరుగుల విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే.

NSD

**NHRC - SHORT FILM**

జాతీయ మానవ హక్కుల కమిషన్ **NHRC** 12వ వార్షిక షార్ట్ ఫిలిం పోటీల్లో పాల్గొనేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మానవ హక్కుల అభివృద్ధి, పరిరక్షణ ప్రధానాంశాలుగా సృజనాత్మక ఆవిష్కరణలను కమిషన్ ప్రోత్సహిస్తోంది. జూన్ 30 లోగా దరఖాస్తులను సమర్పించాలని చెప్పిన కమిషన్, ప్రథమ విజేతకు రెండు లక్షల రూపాయలు, రెండవ ఉత్తమ చిత్రానికి 1,50,000, మూడవ ఉత్తమ చిత్రానికి లక్ష రూపాయల బహుమతిని ప్రకటించింది.

NSD

**AP CM**

ఆంధ్రప్రదేశ్, అనకాపల్లి లోని రాంబిల్లి వద్ద 5,400 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రారంభించిన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ సోలార్ ఉత్పత్తి కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ సంస్థ ఇటీవలే జిల్లాలో స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు ప్రారంభించిందని, అనకాపల్లి పారిశ్రామిక పెట్టుబడులకు అభివృద్ధికి కేంద్రంగా మారుతోందని అన్నారు.

NSD

**TAPAN::RZ EP-I 23-04-2026**

**FUR. REV. TN-POLLING TURNOUT**

Tamil Nadu has created a record turnout of 82.24 percent polling, according to the latest status available at 5 pm. The voting will still go on as tokens have been issued. Out of the 38 districts, 30 have registered over 80 percent of the votes. This has beaten the 2011 record polling created after delimitation, where it was 78 percent of the votes. Except for eight districts, the remaining 30 have recorded over 80 percent of the votes. The western districts of the State have registered more votes than the other parts of the State. Karur has recorded a maximum of 89 percent of the votes. Chennai has recorded 83.44 percent votes in the district out of the 16 constituencies, and 12 have registered over 80 percent votes.

**<><><><>**

**JOY/ CHENNAI/ MAIL/ 1753**

**TAPAN::RZ EP-I 23-04-2026**

**WB-POLLING TURNOUT**

In West Bengal, voting is underway **Till 5:00 PM,** around **90 percent** voting has been recorded in first phase of polls.Dakshin Dinajpur leads with 93.12 pc polling.

**<><><>SANDEEPAN DAS GUPTA/ KOLKATA/ MAIL/ 1800 HRS**

**TAPAN::RZ EP-I 23-04-2026**

**WB-CAMPAIGN**

As West Bengal Assembly Elections enter the second phase of voting, political activity has intensified across the state, with star campaigners from major parties stepping up outreach. Prime Minister Narendra Modi addressed rallies in Krishnanagar and Mathurapur today, targeting the ruling party over corruption and infiltration. He also promised new opportunities for fishermen in Kakdwip and reiterated that persecuted minorities from neighbouring countries would be granted citizenship under the Citizenship Amendment Act if the BJP forms the government. Later, the Prime Minister visited Belur Math, headquarters of the Ramakrishna Math and Mission.

Union Home Minister Amit Shah, speaking at Balagarh in Hooghly, said infiltrators would not be allowed to remain in the state under a BJP government. Chief Minister Mamata Banerjee, campaigning in Kolkata, accused the Prime Minister of undermining the democratic process. On the Left front, leaders M. A. Baby and Brinda Karat addressed a rally in Jadavpur, while state secretary Mohammad Salim led roadshows in Ballygunge and Uttarpara. With polling approaching, campaigning continues to gather momentum across West Bengal.

<><><><>**SANDIPON DASGUPTA/ KOLKATA/ MAIL/ 1808 HRS**

**TAPAN EP-I**

**23-04-2026**

**GOVT-WEST ASIA BRIEFING**

Government today said that it is committed to ensuring that citizens do not face any inconvenience amid the evolving situation due to the West Asia crisis. Addressing an inter-ministerial briefing in New Delhi, Secretary in the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that Domestic LPG supply remains normal across the country, and yesterday

cylinders were delivered to around 12 lakh more households. She noted that nearly 94 percent of deliveries are being completed using the Delivery Authentication Code (DAC). Ms Sharma underlined that commercial LPG supply stands at around 70 percent and in April so far, more than 1.40 lakh tonnes of commercial LPG have been sold. She added that as of yesterday approximately over 8 thousand 4 hundred tonnes of commercial LPG were sold. The secretary further mentioned that around 1.27 lakh 5-kg cylinders have been sold through the camps, organized by oil marketing companies. She said that from the first of this month, more than 17 lakh 5-kg cylinders have been sold, with around 86 thousand sold just yesterday.

**S/B- SUJATA SHARMA**

Additional Secretary in the Ministry of Ports, Shipping and Waterways, Mukesh Mangal informed that in the past 24 hours incidents of firing were reported on foreign flagged vessels and said that no Indian vessel came under firing. He assured that the Indian seafarers who were travelling in those vessels are safe. He added that the DigiShipping control room has handled over 7 thousand 4 hundred calls and nearly 15 thousand emails since its activation, including 161 calls and 320 emails in the past 24 hours.

**S/B- MUKESH MANGAL**

Additional Secretary (Gulf) in the Ministry of External Affairs, Assem R. Mahajan, said the Ministry continues to closely monitor developments in the West Asia region, with a focus on ensuring the safety, security, and welfare of the large Indian community there. Mr Mahajan added that the Ministry's dedicated control room remains operational and is working in coordination with Indian missions to provide timely assistance and address queries. He said the Ministry is in constant touch with state governments and Union Territories for information sharing. He said Indian missions are actively engaging with the Indian community and are regularly interacting with associations, organisations, professional groups, and Indian companies in the region. He further added that the safety of Indian seafarers in the region is of high priority to the government. Mr Mahajan informed that around 12 lakh 12 thousand passengers have travelled from the region to India since February 28.

**S/B- ASSEM R MAHAJAN**

**PRIYA/1551HRS**

**TAPAN::RZ EP-I 23-04-2026**

**INDIA-FRANCE**

India has welcomed the announcement on the operationalization of visa free transit for Indian nationals transiting through French airports. Briefing media in New Delhi this evening, Spokesperson of Ministry of External Affairs Randhir Jaiswal said, the removal of requirement of transit visas for Indian passport holders was agreed between Prime Minister Narendra Modi and French President Emmanuel Macron during their meeting in Mumbai in February this year. He said, Government of France has now operationalized this agreement. Mr Jaiswal said, Indian nationals transiting through mainland France exclusively by air will no longer need a transit visa with effect from 10th of this month. He said, the decision reflects the enduring partnership between India and France, elevated to the level of a special global strategic partnership during the visit of President Macron and further facilitation of smoother movement of people and enhanced people-to-people ties.

<><><><>**SUPARNA/ PHONE/ ANUPAM/ MAIL/ 1637**

**TAPAN EP-I 23.04.2026**

**NHRC-SHORT FILM**

The National Human Rights Commission (NHRC) has invited entries for its 12th annual competition for short films in human rights. The commission said that the aim of this competition is to encourage cinematic and creative efforts of the Indian citizens, advocating promotion and protection of human rights. It said that the winning film will receive 2 lakh rupees, second best film will receive 1 lakh 50 thousand rupees and third best film will get 1 lakh rupees. NHRC added that the last date for receiving the entries is 30th June of this year.

**SHIVANG/SUPARNA/1736 HRS**

**TAPAN::RZ EP-I 23-04-2026**

**REV. MAHA-BYPOLL**

In Maharashtra, bypoll is being held for Baramati and Rahuri assembly constituencies. While Baramati has recorded an average voting percentage of 52.44 percent, Rahuri recorded an average voter turnout of

50.68 percent till 5 pm.

The bypoll for Baramati assembly seat in Pune district was necessitated following the death of then Deputy Chief Minister and Nationalist Congress Party - NCP chief Ajit Pawar, who passed away in an air crash on 28th January. His wife and Deputy Chief Minister, Sunetra Pawar is contesting from this seat. While the MahaVikas Aghadi has not fielded any candidate, there 22 other candidates are in the fray.

Meanwhile, the bypoll for Rahuri assembly seat in Ahilyanagar district was necessitated following the death of BJP MLA Shivaji Kardile in October last year. His son and BJP candidate Akshay Kardile is in the fray along with NCP (SP) candidate Govind Mokate and Vanchit Bahujan Aghadi's Santosh Chalke. Voting will conclude at 6 pm. Counting will take place on 4th May.

**<><><><>SANGEETA GODBOLE, NISHA MOHAN RANEY/ MUMBAI/ MAIL/ 1812 hrs**

**TAPAN::KAVITA EP-I 23.04.2026**
**AP-CM**

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu laid the foundation stone for ReNew Energy Global's solar manufacturing plant at Rambilli in Anakapalli district today. Addressing the gathering, the Chief Minister said the company is establishing a 6.5 GW solar ingot and wafer manufacturing facility with an investment of 5,400 crore rupees. He said Anakapalli district is rapidly emerging as a major destination for industrial investments and development. He noted that ArcelorMittal Nippon India had also recently launched its proposed steel plant project in the district.

The Chief Minister said ReNew's project would strengthen Andhra Pradesh's expanding renewable energy manufacturing and industrial ecosystem. He added that the government is attracting large-scale investments in power generation and renewable energy infrastructure across the state. Mr. Naidu said Andhra Pradesh aims to achieve 160 GW

green energy generation capacity in the coming years and has already attracted renewable energy investments worth 5.95 lakh crore rupees. He said proposals and agreements for nearly 90 GW projects are already under preparation, while NTPC Green Energy is planning investments worth 1.85 lakh crore rupees in the state. Highlighting green mobility initiatives, Mr. Naidu said APSRTC would introduce 1,050 electric buses and the government would establish 5,000 electric vehicle charging stations across Andhra Pradesh. He added that while Anantapur and Kurnool districts already produce significant solar and wind energy, Rambilli would soon emerge as a major manufacturing hub for solar equipment production.

**<>ALLU MURALI/VIJAYAWADA/ MAIL/ 1525 HRS**